www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -320 మంగళవారం 4 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -4 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ట్రంప్ బెదిరింపులతో కరెన్సీల్లో ఒడిదుడుకులు

**భారత్ రూపాయి మరింతగా పతనం**

**డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక**



న్యూఢిల్లీ,ప్రజావినికిడి,

రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. మిగతాది 2లో...

## ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి


**ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సూచన**

**విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ**

**నిధుల పంపకాల విషయంలో పట్టుబట్టవద్దన్న కేంద్ర హోంశాఖ**

అమరావతిఫిబ్రవరి 3ప్రజావినికిడి,

ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అంశాలను పరిష్కరించుకోవాలని కేంద్ర హోంశాఖ సూచించిందిమిగతాది 2లో...



## 19 జిల్లాలకు బిజెపి కొత్త అధ్యక్షులు



2లో.

**52 అసెంబ్లీ నియోజకవర్గాలకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**: జాబితాను ప్రకటించిన తెలంగాణ బిజెపి శాఖ**

## తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం

**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం**

**లోక్ సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగం**

**దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదన్న రాహుల్**

**తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని వెల్లడి**



2లో

# తెలంగాణకు 5,337 కోట్లు

**తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు**

**కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం**

**దేశమంతా 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు**

**సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్**

**తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు**

**కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ రైల్వే బడ్జెట్‌లో**

**తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయింపు**

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్**

## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట



**హైదరాబాద్ :** రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందని ఆయనన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలోని రైల్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రికార్డు స్థాయిలో రూ. 5,337 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009 నుండి 2014 వరకు కేవలం రూ. 886 కోట్లు మాత్రమే కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

మిగతా 2లో.

## ఎస్‌సి వర్గీకరణ, బిసి కులగణనపై నేడు కేబినెట్ భేటీ

హైదరాబాద్:ప్రజావినికిడి,

రాష్ట్ర కేబినెట్ నేడు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. బిసి సబ్ కమిటీ కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణ అ మలు అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ భేటీ త ర్వాత 11 గంటలకు అసెంబ్లీలో వాటిపై చర్చించి ఆమోదించనున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించనుంది. శాసనమండలి, శాసనసభలో ఈ రెం డు నివేదికలను ప్రవేశపెట్టి చర్చించనున్నారు



## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

**5న ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు**



## 25 నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

**ఏప్రిల్ 29,30 తేదీలలో అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షలు**

**మే 2 నుంచి 5వ తేదీ వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్ష**

హైదరాబాద్ప్రజావినికిడి,

ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్ (ఇఎపిసెట్)తో సహా టిజి ఐసెట్, టిజి పిజిఇసెట్ షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు ఆయా సెట్ల షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి వేరువేరుగా ప్రకటించింది. టిజిఇఎపిసెట్‌కు ఈ నెల 20వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి 25వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఏప్రిల్ 4 వరకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చు.ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇఎపిసెట్‌కు ఈసారి ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాల నుంచి 100 శాతం సిలబస్ తీసుకోవాలని సెట్ కమిటీ నిర్ణయించింది. ఇఎపిసెట్ నిర్వహణకు సంబంధించి జెఎన్‌టియుహెచ్‌లో సోమవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్, సెట్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన తొలి సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం జెఎన్‌టియుహెచ్, ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా షెడ్యూల్‌ను ప్రకటించాయి. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, కన్వీనర్ డీన్ కుమార్, కో కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి సహా పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపపోరుకు సిద్ధంకండి

**ఎక్స్ వేదికగా పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు**

**ఫిరాయింపుదారులను రక్షించడం కాంగ్రెస్‌కు అసాధ్యం**

**ఆ ఏడుగురిపైనా వేటు వేయాలంటూ సుప్రీంలో కెటిఆర్**

**పిటిషన్ అంతకుముందు దాఖలైన పిటిషన్‌కు జత చేసిన సుప్రీం**

ఫిబ్రవరి 3హైదరాబాద్:(ప్రజావినికిడి, రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎ న్నికల కోసం బిఆర్ఎస్ కార్యకర్త లు సిద్ధంగా ఉండాలని కెటిఆర్ ఎ క్స్ వేదికగా పార్టీ శ్రేణులకు సూచించారు. రాజ్యాంగం నిర్దేశించిన చ ట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులను రక్షించడం అసాధ్యమని వెల్లడించారు. అయితే సు ప్రీంకోర్టులో ఫిబ్రవరి 10న పార్టీ ఫి రాయింపు ఎంఎల్ఎల అనర్హతపై విచారణ జరగనున్న నేపథ్యంలో కె టిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తు తం హాట్ టాపిక్‌గా మారాయి.కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలుపొంది ఆ తర్వాత అధి కార కాంగ్రెస్‌లో చే రిన ఎంఎల్ఎ లపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం



# 19 జిల్లాలకు బిజెపి కొత్త అధ్యక్షులు

హైదరాబాద్:ప్రజావినికిడి,
తెలంగాణలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన రాష్ట్ర బిజెపి నాయకత్వం 19 జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. ఆయా జిల్లాలకు సంబంధించి 52 అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను రాష్ట్ర బిజెపి ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ సోమవారం అధికారికంగా నియమించారు. త్వరలో మిగిలిన జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేయనున్నట్లు ఆ పార్టీ పేర్కొంది. బిజెపి రాష్ట్ర సంస్థాగత ఎన్నికల సహ అధికారి కె.గీతామూర్తి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.

బిజెపి తెలంగాణ సంఘటన పర్వ్ 2024 ఎన్నికల నియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఈ జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను నియమిస్తూ ఆదేశించారని గీతామూర్తి వెల్లడించారు. జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించి ఖరారు చేశామని, ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆమె వెల్లడించారు. కాగా ప్రకటించిన 19 మంది జిల్లా అధ్యక్షులలో ఒక్కరు కూడా మహిళా నేత లేకపోవడం పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. జనగామ జిల్లాకు- సౌడ రమేష్, వరంగల్-కు గంట రవికుమార్, హన్మకొండకు- కొలను సంతోష్ రెడ్డి, జయశంకర్ భూపాల పల్లికి నిశిధర్ రెడ్డి, నల్గొండ-కి నాగం వర్షిత్ రెడ్డి, నిజామాబాద్‌కి- దినేష్ కులాచారి, వనపర్తికి- దుప్పల్లి నారాయణ, హైదారాబాద్ సెంట్రల్-కి లంకాల దీపక్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి రూరల్-కి బుద్ది శ్రీనివాస్, కొమురం భీమ్ ఆసిఫాబాద్-కి శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డికి- నీలం చిన్న రాజులు, ములుగు-కి సిరికొండ బలరాం, మహబూబ్ నగర్‌కి పి.శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాలకి- రాచకొండ యాదగిరి బాబు, మంచిర్యాలకి- వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లికి- కర్రే సంజీవరెడ్డి, ఆదిలాబాద్‌కి- పతంగి బ్రహ్మానంద్, మెదక్-కి వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, మహంకాళి సికింద్రాబాద్‌కి- గుండగోని భరత్ గౌడ్‌లను జిల్లా అధ్యక్షులుగా బిజెపి రాష్ట్ర శాఖ నియమించింది.

నియోజకవర్గాల వారీగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు
ఆదిలాబాద్ నియోజకవర్గానికి మురళీధర్ తాక్రే, బోథ్ (ఎస్‌టి)కి టి.గంగాధర్ (రాజు), చెన్నూరు (ఎస్‌సి)కి బత్తుల సమ్మయ్య, బెల్లంపల్లి (ఎస్‌సి)కి నగునూరి సుధీర్‌గౌడ్, మంచిర్యాలకు బియ్యాల సతీష్‌రావు, సిర్పూర్‌కు చిప్పకుర్తి శ్రీనివాస్, ఆసిఫాబాద్ (ఎస్‌టి)కి ఆత్రం మనోహర్, ఆర్మూర్‌కి నాగసురేష్, బోధన్‌కు శైలేష్‌కుమార్, నిజామాబాద్ అర్బన్‌కు బి.వరలక్ష్మి, నిజామాబాద్ రూరల్‌కు నేనావత్ ఓంసింగ్, బాల్కొండకు కర్నె లక్ష్మీనారాయణ, జుక్కల్ (ఎస్‌సి) గొనె గంగారాం, బాన్స్‌వాడకు దుర్కి పోశెట్టి, ఎల్లారెడ్డికి మర్రి బాలకిషన్, కామారెడ్డికి విపుల్ జైన్, కోరుట్లకు ఆలేటి నరేందర్‌రెడ్డి, జగిత్యాలకు నలువల తిరుపతి, ధర్మపురి (ఎస్‌సి) కొమ్ము రాంబాబు, రామగుండంకు సులువ లక్ష్మీనరసయ్య, మంథనికి కొండపాక సత్యప్రకాష్, మెదక్‌కు రాగి రాములు, నర్సాపూర్‌కు కొండల్‌రావు, మేడ్చల్‌కు అచ్చిని నర్సింహ, దేవరకొండ (ఎస్‌టి)కి నాయక్, నాగార్జునసాగర్‌కు జూలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మిర్యాలగూడకు కనపర్తి సత్యప్రసాద్, నల్గొండకు పిండి పాపిరెడ్డి, మునుగోడుకు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నకిరేకల్ (ఎస్‌సి)కి వనం అంజయ్య, మహబూబ్‌నగర్‌కు నాగేశ్వర్‌రెడ్డి, జడ్చెర్లకు ముచ్చర్ల కృష్ణయ్య, దేవరకద్రకు యజ్ఞ భూపాల్‌రెడ్డి, వనపర్తికి గౌని వేమారెడ్డి, పరకాలకు గట్టు కొప్పుల రాంబాబు, వరంగల్ వెస్ట్‌కు రావుల సుదర్శన్, నర్సంపేటకు వడ్డేపల్లి నర్సింహులు, వరంగల్ ఈస్ట్‌కు తాబేటి వెంకట్‌గౌడ్,వర్ధన్నపేట (ఎస్‌సి)కి మరిపెల్లి రామచంద్రరెడ్డి, భూపాలపల్లికి రాయరాకుల మొగిలి, జనగామకు మహేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘనపూర్‌కు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పాలకుర్తికి రచ్చ కుమార్, ములుగు (ఎస్‌టి)కి భూక్యా జవహర్‌లాల్, ముషీరాబాద్‌కు ఆర్.శేషసాయి, సనత్‌నగర్‌కు సురేష్ రావల్, సికింద్రాబాద్‌కు గణేష్ ముదిరాజ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు రాయల్ కుమార్, అంబర్‌పేటకు కేసరి నర్సింగరావు యాదవ్, ఖైరతాబాద్‌కు ఎన్‌డి నగేష్, జూబ్లీహిల్స్‌కు ఏ.శ్రీనివాసులు రెడ్డి, నాంపల్లికి సవారీ అనిల్‌కుమార్‌లను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణకు 5,337 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటి వరకు తెలంగాణలో రేల్వే ప్రాజెక్టుల కోసం రూ.41,677 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుండి ఐదు వందేభారత్ రైళ్లు రాష్ట్రంలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ నడుస్తున్నాయన్నారు. త్వరలో తెలంగాణకు నమో భారత్, అమృత్ భారత్ రైళ్లు రాబోతున్నట్లు వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని ఆయన తెలిపారు. యూపిఎ హయాంలో అత్యధికంగా రూ. 886 కోట్ల కేటాయింపులు మాత్రమే జరిగాయని కేంద్ర మంత్రి తెలిపారు.

రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నట్లు కేంద్ర మంత్రి వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని వివిధ సెక్షన్‌ల పరిధిలో 1,465 కిలోమీటర్ల మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందన్నారు. మరో 1,026 కిలోమీటర్ల మేర ఈ టెక్నాలజీ విస్తరింప చేస్తారని చెప్పారు. 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

ధనిక దేశాలైన ఫ్రాన్స్, జర్మనీలో కూడా కవచ్ ఏర్పాటుకు 21 ఏళ్లు పట్టిందన్నారు. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 2056 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తైనట్లు కేంద్ర మంత్రి చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్స్ పథకం కింద తెలంగాణలో 40 స్టేషన్‌ల ఆధునీకరణ జరుగుతోందన్నారు.

## ఎపికి రూ.9,417 కోట్లు

దేశంలో పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని కేంద్ర మంత్రి వైష్ణవ్ చెప్పారు. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఇక ఈ బడ్జెట్‌లో ఎపికి రూ. 9,417 కోట్ల విలువైన ప్రాజెక్టుల కేటాయింపులు జరిగాయని తెలిపారు. యూపిఎ హయాంలో కంటే ఎపికి 11 రెట్లు అధికంగా నిధులు కేటాయుంపులు జరిగాయని చెప్పారు.

ఏపీలోని మొత్తం అములవుతున్న రైల్వే ప్రాజెక్టులు రూ. 84,559 కోట్లు అని తెలిపారు. కొత్త ప్రాజెక్టులు ఓ పద్ధతిలో శాస్త్రీయమైన రీతిలో కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. కొత్త ప్రాజెక్టులను బడ్జెట్లో ప్రకటించడం లేదని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 1560 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ వేసినట్లు వెల్లడించారు. రైల్వే పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఎపిలోని 16 జిల్లాల మీదుగా 8 ందే భారత్ రైళ్లు తిరుగుతున్నాయని, రాష్ట్రానికి మరిన్ని వందే భారత్ రైళ్లు కేటాయిస్తామన్నారు. అన్ని రైళ్లు 110 కి.మీ. వేగంతో వెళ్లేలా ట్రాక్‌లు సిద్ధం చేస్తున్నామన్నారు. కొన్ని రూట్లలో 130 నుండి 160 కి. మీ వేగంతో వెళ్లేలా ట్రాక్‌లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్‌సి వర్గీకరణ, బిసి కులగణనపై నేడు కేబినెట్ భేటీ

. కేంద్ర ప్రభుత్వానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2018లో పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేసింది. అందులో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది.ఆ విధానంలోనే 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అయితే బిసిలకు రిజర్వేషన్లను తగ్గించడంపై రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. వా టిని విచారించిన హైకోర్టు రిజర్వేషన్‌లను తగ్గించి ఎన్నికలు జరపాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇ చ్చిన మార్గదర్శకాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. అంతేకాకుండా రిజర్వేషన్లను పాటించని ఎన్నికలను ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించింది. అయితే సుప్రీం మార్గదర్శకాల ప్రకారం చేయాలంటే అందుకు రాష్ట్రంలోని బిసిల జనాభాను తేల్చాలి. బిసి గణన జరిపి జనాభాలో వారి శాతాన్ని ఖరారు చేయాలి. ఈ నేపథ్యంలోనే డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బిసిల రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఖరారు చేయనుంది.

కేబినెట్ సబ్ కమిటీకి జస్టిస్ షమీమ్ నివేదిక
రాష్ట్రంలోషెడ్యూల్డు కులాలు(ఎస్సీ) వర్గీకరణకు మార్గం సుగమమం అ య్యింది. రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగి ఉన్న మాదిగలు, మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాల్లో న్యాయం జరిగేందుకు అవకాశాలున్నాయి. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పున కు లోబడి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టి స్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్‌తో కలిసి సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో తన నివేదికను అందుబాటులో ఉన్న మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనరసింహ, మెంబర్ పొన్నం ప్రభాకర్‌లకు అందజేశారు.నివేదికలోని అంశాలను క్యాబినేట్ సబ్ కమిటీ క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై మాల, మాదిగల మధ్య ఉన్న వైరుధ్యం దృష్ట్యా మంత్రివర్గ ఉపసంఘం నివేదికలోని వివరాలను సోమవారం అధికారికంగా వెల్లడించలేదు. ముందుగా ప్రకటించిన మీడియా సమావేశాన్ని కూడా మంత్రివర్గ ఉపసంఘం రద్దుచేసుకుంది. రాష్ట్రంలోని షెడ్యూల్డుకులాలకు రిజర్వేషన్ల వాటా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆదివారం నాడు ప్రకటించిన జనగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 17.43 శాతంతో 61,84,319 మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతంగా అమలు అవుతున్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా 17.43 శాతం వరకు వారికి కోటా దక్కే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో మాదిగలు 35లక్షల మంది, మాలలు 15 లక్షల మంది, ఇతర ఎస్సీ ఉపకులాలు 11లక్షల మంది వరకు ఉన్నట్లు అంచనా.%ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మమైన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రెండు గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పును అమలుచేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జస్టీస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సోమవారం తన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేసింది.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

న్యూఢిల్లీ,ప్రజావినికిడి, దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది.

చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది ఢిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు.విభజన జరిగి పదేళ్లు దాటినా పలు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈరోజు జరిగిన సమావేశంలో విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా హోంశాఖ పలు కీలక వ్యాఖ్యలు చేసింది.ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేసింది. నిధుల పంపకాల విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, ఎక్కువ కావాలని పట్టుబడితే రెండు రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొంది.9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలతో ముందుకు వెళ్లాలని హోంశాఖ సూచించింది. పలు అంశాలపై తదుపరి సమావేశంలో ఒక నిర్ణయానికి వద్దామని హోంశాఖ తెలుగు రాష్ట్రాల అధికారులకు తెలిపింది.

# తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం: రాహుల్ గాంధీ

**ఫిబ్రవరి 3** హైదరాబాద్:ప్రజావినికిడి,
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని తెలిపారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు. ఉత్పత్తుల పెంపుపై భారత్ దృష్టి సారించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ విప్లవం గేమ్ చేంజర్ లా నిలుస్తుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.60 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జీడీపీ పడిపోయిందని... 2014లో 15.3 శాతం ఉన్న జీడీపీ 12.6 శాతానికి పడిపోయిందని వివరించారు. ఏఐలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ముందు అకస్మాత్తుగా 70 లక్షల ఓట్లు పెరిగాయని, ఓటర్ల సంఖ్య ఉన్నట్టుండి ఎందుకు పెరుగుతోందో ఈసీ చెప్పాలని అన్నారు.

# టంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

(మొదటి పేజీ తరువాయి)
ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 25 నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)
టిజిఇఎపిసెట్ షెడ్యూల్
నోటిఫికేషన్ తేదీ : ఫిబ్రవరి 20
అన్‌లైన్ దరఖాస్తులు : ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 4 వరకు(ఆలస్య రుసుం లేకుండా)
అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షలు : ఏప్రిల్ 29,30 తేదీలలో
ఇంజనీరింగ్ విభాగం పరీక్ష : మే 2 నుంచి 5వ తేదీ వరకు
టిజిఐసెట్ షెడ్యూల్: నోటిఫికేషన్ విడుదల: మార్చి 6
ఆన్‌లైన్ దరఖాస్తులు : మార్చి 10 నుంచి మే 3 వరకు (అలస్య రుసుం లేకుండా)
దరఖాస్తు ఫీజు : జనరల్ కేటగిరీ రూ.750, ఎస్‌సి,ఎస్‌టి,వికలాంగులకు రూ.550
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: జూన్ 8, 9 తేదీల్లో రెండు సెషన్లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు మొదటి సెషన్, మద్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండో సెషన్
పిజిఇసెట్ షెడ్యూల్:నోటిఫికేషన్ విడుదల -: మార్చి 12
ఆన్‌లైన్ దరఖాస్తులు: మార్చి 17 నుంచి మే 19 వరకు (ఆలస్య రుసుం లేకుండా)
పరీక్ష తేదీ : జూన్ 16 నుంచి 19వరకు

# ఉపపోరుకు సిద్ధంకండి

(మొదటి పేజీ తరువాయి)
సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బిఆర్‌ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌కు కెటిఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది.కెటిఆర్ వేసిన పిటిషన్‌ను దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెం కట్రావుల అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు వేయాల ంటూ బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండ్రోజుల క్రితం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారిన ఎంఎల్‌ఎలపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ప్రశ్నించింది. పార్టీ ఫిరాయించిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావుపై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ వేసిన సంగతి విదితమే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 ఫిబ్రవరి 2025

# మంచి నీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

## .షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం



ప్రజావినికిడి,(షాద్ నగర్): వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎక్కడైనా సారి పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.భైరంపల్లి గ్రిడ్ సెగ్మెంట్ లో వాటర్ సప్లై పుంపులు పదే పదే రిపేర్ అవుతున్న నేపథ్యంలో 19 గ్రామాలకు నీళ్లు సరఫరా లో తలెత్తుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఆ సమస్య పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఎక్లాస్ ఖన్ పేట్ గ్రామ పరిధిలో గల వడ్డే వాడ కు అతి త్వరలో పైప్ లైన్ వేయటానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే,ఏ ఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇంట్ర) నాగేశ్వర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

# సైదాబాద్ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా సూరజ్



ప్రజావినికిడి,(సైదాబాద్):బీజేపీ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా సూరజ్ నియమితులయ్యారు.ఈ విషయాన్ని పార్టీ భాగ్యనగర్ జిల్లా పరిశీలకులు బంగారు శృతి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సూరజ్ మాట్లాడుతూ,తన సేవలను గుర్తించి డివిజన్ బాధ్యతలు అప్పజెప్పడం ఆనందంగా ఉందన్నారు.బీజేపీ పెద్దల నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు.సమష్టిగా పనిచేసి డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.సూరజ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతని అప్పగించిన బీజేపీ మలక్ పేట్ కమిటీకి భాగ్యనగర్ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాడి శ్రీనివాస్ కు పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందజేత



ప్రజావినికిడి, (నాంపల్లి): దతెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్ కు పదోన్నతి కల్పిస్తూ కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ,నూతన అధ్యక్ష కార్యదర్శులు సమన్వయముతో పని చేస్తూ జిల్లాను ముందుకు కొనసాగించాలని, ఉద్యోగుల సమస్యలే ప్రధాన బాధ్యతగా ఉండాలంటూ శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడములో అగ్ర స్థానంలో ఉందని అదే ఒరవడిని కొనసాగించాలని, ఇంతకుముందు ఎంత నిబద్దతతో జిల్లా కార్యవర్గం పనిచేసిందో,దానిని అలాగే ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్ కుర్రాడి శ్రీనివాస్ నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు కుర్రాడి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కార్యదర్శిగా నియమించినందుకు కేంద్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, జిల్లా అభివృద్ధికి పాటుపడుతానని పేర్కొన్నారు.

# నాగోల్ కు తాగు నీటి పైప్ లైన్స్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వినతి..



జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సుందర్ యాదవ్..

ప్రజావినికిడి,(నాగోల్):సోమవారం రోజు ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎం.డి అశోక్ రెడ్డిని కలిసి డ్రైనేజీ,త్రాగు నీటి సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్నాగోల్ డివిజన్ పరిధిలోని వున్నటువంటి డ్రైనేజీ సమస్యలను వారికి వివరించడం జరిగింది.రామాంజనేయులు కాలనీ, నరసింహస్వామి కాలనీ ఫేస్ -2,సాయి సప్తగిరి కాలనీ, శ్రీనివాస కాలనీ, మరిన్ని కాలనీలకు డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని కోరారు. గత 25 సంవత్సరాల ముందు వేసినటువంటి డ్రైనేజ్ లైన్లు అంతా పాడైపోయి నిరంతరం రోడ్లమీదకి డ్రైనేజీ నీళ్లు పారుతున్నాయని డివిజన్ ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే వాటిని గుర్తించి నూతన డ్రైనేజ్ లైన్ లను ఏర్పాటు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.డివిజన్ లో కొన్ని కాలనీ లో త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని త్రాగు నీటి దయ పైపులైను మంజూరు చేయాలని ఎండి ని కోరడం జరిగింది.కాలనీలలో జలమండలి అధికారులు వేసినటువంటి డ్రైనేజ్ లైన్ పనులు పూర్తిచేసి నెలలు గడుస్తున్నా ఇంకా రోడ్లు మరమ్మత్తులు చేయడం లేదని, రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి ప్రజలు నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డ్రైనేజ్ లైన్ పనులు పూర్తయిన చోట వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేయించేలాచూడాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కోరడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## పబ్లిక్ గార్డెన్ లో భారతీయ యోగ సంస్థాన్ ఆధ్వర్యంలో

# ఘనంగా వసంత ఉత్సవ్..

ప్రజావినికిడి,(చంపపేట్): భారతీయ యోగ సమస్తాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్? ఈస్ట్ వెస్ట్ లో గత కొన్ని సంవత్సరాల నుండి ఉచిత యోగ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసినారు. ఈ కేంద్రాలలో ప్రతిరోజు ఉచితంగా యోగ సాధకులకు యోగ నేర్పడం జరుగుతుంది.దీనిలో భాగంగా భారతీయ యోగా సంస్థ వారు నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన వసంతోత్సవ్ తెలంగాణ ఈస్ట్ ప్రెసిడెంట్ కులకర్ని మాట్లాడుతూ, భారతీయ యోగా సమస్తాన్ వసంతోత్సవ్ నగరం నడిబొడ్డున గల నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో ఇది రెండవ సారి యోగ సమస్తాన్ ఆధ్వర్యంలో వసంతోత్సవ్ ఘనంగా నిర్వహించడం అన్నారు.ఈ వసంత ఉత్సవ్ కార్యక్రమానికి నగరంలో నిర్వహించే వివిధ ప్రాంతాల నుండి ఎంతోమంది యోగ శిక్షకులు సాధకులు హాజరయ్యారు. అనంతరం ఇక్కడ నిర్వహించినటువంటి కార్యక్రమంలో భాగంగా




ప్రదర్శనలు చేపట్టారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి చంపపేట్ డివిజన్ ప్రెస్ కాలనీ పార్క్ యోగ ఛీఫ్ లిక్కి మాధవరెడ్డి, సెంటర్ ఇన్ ఛార్జ్ కాయిత



లక్ష్మరెడ్డి ఆధ్వర్యంలో యోగ మహిళా సాధకులు కొలట లతో నృత్యాన్ని ప్రదర్శించి వారి నైపుణ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ యోగా సమస్తాన్ సభ్యులు.తెలంగాణ ఈస్ట్ ప్రెసిడెంట్ కులకర్ని,సెక్రటరీ జగన్ రెడ్డి డిస్టిక్ త్రీ ప్రెసిడెంట్ బి కృష్ణయ్య, ప్రెస్ కాలనీ యోగ ఛీఫ్ లక్కి మాధవరెడ్డి,సెంటర్ ఇంచార్జి కాయితి లక్ష్మరెడ్డి,యోగ సాధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలు కుటుంబీకులు మహంకాళికి స్వర్ణ కిరీట ధారణ



ప్రజావినికిడి,(అంబర్ పేట్): హైదరాబాద్ అంబర్పేట మహంకాళి దేవస్థానంలో వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి పుట్టినరోజు సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారికి స్వర్ణ కిరీట ధారణ,కర్ణ భరణములు,ముక్కు పుడక,కంకణ ధారణనను పోలు వెంకటరమణ కుటుంబ సభ్యులు అమ్మవారికి ధారణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మా పూర్వీకుల కోరిక మేరకు అమ్మవారికి కిరీటధారణను చేయడం జరిగిందని తెలిపారు.ఇది తమ కుటుంబీకుల అదృష్టం అని కొనియాడారు.ఈ మందిరానికి మొట్ట మొదటగా ఫౌండర్ ట్రస్టీగా పోలు బాలమ్మ, పోలు



పుష్పమ్మ,పోలు గోపాల్‌రావు గౌడ్, పోలు చంద్రమణి ఉన్నారని అప్పటి ప్రధాన అర్చకులు రామాచారి ఆధ్వర్యంలో వీరాచారి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరిగిందని గుర్తు చేశారు.వారి వారసులుగా పోలు వెంకటరమణ బాలమణి,రవికిరణ్ వీణ, శ్రీనివాస్, వెంకటేష్,రాఘవేందర్ లుగా ముందుండి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమంలో యజ్ఞానంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వకర్మల అభ్యున్నతికి కాంగ్రెస్ పాలకుల విముఖత

## బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ విశ్వకర్మల అభ్యున్నతికి తోడ్పాటు అందించాం:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## రాజకీయ సమీకరణలు ఏవైనా సరే....విశ్వకర్మల అభ్యున్నతికి పాటుపడతాం :తల్లోజు ఆచారి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఫిబ్రవరి 03,

తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నటువంటి విశ్వకర్మల,మనమయ అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తోడ్పాటు లభించిందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కేకే గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనమయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి తల్లోజు ఆచారి,సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, అధ్యక్షులు కుందారం గణేష్ చారి,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు చారి,హస్తినాపురం డివిజన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి,రాష్ట్ర సంఘం ప్రతినిధులు టి.శ్రీరాములు చారి,కే. గణేష్ చారి,వై. బాలాచారి,జి. శ్రీనివాసులు చారి,ఎన్. భాస్కరాచారి,ఎం. శంకరాచారి,ఎస్. రమేష్ చారి,ఎం. బాలాచారి,జి. బ్రహ్మచారి,రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు నెల్లోజు సాల్వాచారి తదితర ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమనుమయస సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రాజకీయ సమీకరణాలు ఏవైనా ఉన్నప్పటికీ దయనీయ జీవనం గడుపుతున్నటువంటి, కులవృత్తిని



జీవనాధారంగా కొనసాగిస్తున్నటువంటి విశ్వకర్మల అభ్యున్నతికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. రాష్ట్రంలో విశ్వకర్మలకు కనీస ప్రభుత్వ పథకాలు కూడా అందడం లేదని, మరోవైపు అధికారులు కట్ట మిషన్లకు లైసెన్సు లేవని కోరుకుంటూ సీజ్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.ఇతర కులాలకు కులవృత్తిదారులకు ఏ విధమైనటువంటి సహకారం అందిస్తున్నారో విశ్వకర్మలకు కూడా అదే విధమైనటువంటి తోడ్పాటు అందించాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఉచిత వైద్యం, పింఛన్లు,విశ్వకర్మ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని,ఎందుకు తగ్గట్టుగానే నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. విశ్వకర్మలకు తోడ్పాటు అందించడంలో భాగంగా సంఘం తరపున తామే ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి తెలిపారు.ట్రస్టు ద్వారా నిరుపేదలైనటువంటి విశ్వకర్మలకు ఉచితంగా భవన నిర్మాణ కార్డులు అందించడంతోపాటు ఆపద సమయంలో సహాయ సహకారాలు అందించడానికి ట్రస్ట్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు.విశ్వకర్మల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోవు అన్ని ఎన్నికల్లో విశ్వకర్మలను పోటీకి దిగుతామని, దింపుతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు తగిన విధంగా గుర్తింపు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# దేశ్ముఖి సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా:నామ హరికుమార్ కు సర్వోత్తమ పరిశోదక పురస్కారం..

ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్):భౌతికశాస్త్రం సంక్షేమ సంఘం (పిటిడబ్ల్యూఏ) 2024 సంవత్సరంకుగాను ఉత్తమ పరిశోధన పురస్కారం ప్రకటించింది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండల కేంద్రం దేశ్ ముఖీ లోని సెయింట్ మేరీస్ విద్యాసంస్థఇం జనీరింగ్ కళాశాలలో విభాగం అధిపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్,ఫిజిక్స్ లో విధులు నిర్వహిస్తున్న డా:నామ హరికుమార్ కు 2వ తేదీ ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ భౌతికశాస్త్రం విభాగంలో ఈ పురస్కారాన్ని ప్రశంస పత్రంతో పాటు మెమెంటును ప్రధానం చేశారు.2024 సంవత్సరంలో 12 వ్యాసాలు రచించి వాటిని స్కోపస్ సైన్స్ ఇండెక్స్ పత్రికల్లో ప్రాచరించారు. ఆయన పట్టుదల, శ్రమను గుర్తించి ఈ పురస్కారాన్ని బహుకరించారు. ఆయన కుటుంబ సభ్యులు,కళాశాల సెక్రెటరీ,డీన్, ప్రిన్సిపాల్,తోటి అధ్యాపకులు, సహచరులు అభినందించారు. ఈ సందర్భంగా డా: నామ హరికుమార్ మాట్లాడుతూ, పరిశోధన,భౌతిక శాస్త్రంపై మక్కువ ఉన్నవారికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపాడు. ఉత్తమ పరిశోధన పురస్కారం అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.






# తెలంగాణ కుల గణన సర్వే అంతా గందరగోళం..

**సమగ్ర సమీక్ష జరపాలి..**
**బీసీలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించబోము..**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం..**



ప్రజావినికిడి,(హైదరాబాద్ ): తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు.
గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52% గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25% గా చూపించడం ఏంటని? ఓసి,ఎస్సీ,ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు గా ఉంటే,సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు, 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5%, గత లెక్కల ప్రకారం బీసీ జనాభా సుమారు కోటి 84 లక్షలు,తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13% ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభా పెరిగి రెండు కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలి,కానీ కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారన్నారు.సర్వేలో పాల్గొని జనాభా 10 లక్షలుగా చూపించారని అలాగే విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని అన్నారు.గతంలో ఓసీల జనాభా 10% లోపే అని చెబుతుండగా, ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79% గా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15% కు పెరిగితే,బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి,వారి రాజకీయ హక్కులను, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు.ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్,వేముల రామకృష్ణ,నంద గోపాల్,ఉదయ్, సత్యనారాయణ, ఆర్య,మట్ట జయంతి, మణికంఠ,పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వసంతపంచమి సందర్భంగా చిన్నారిచే అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



## శంషాబాద్ మండలంచౌదర్ గూడలో

# ఎర్రమట్టి మాఫియా..






ప్రజావినికిడి, (శంషాబాద్):చౌదర్ గూడలో ఎర్రమట్టి మాఫియా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవిన్యూలో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాముల పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉంది.ఎర్రమట్టిపై కన్నేసిన శంషాబాద్ మండలం జూకల్ గ్రామ నివాసి అసైన్డ్ రైతులకు కాసుల ఆశ చూపాడు.రైతులు కాసుల కోసం చేతులు కలిపారు.ఇంకేముంది వెంటనే జెసిబి లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించారు.ఈ తతంగం గత రెండు సంవత్సరాల నుండి ఎర్రమట్టి తవ్వకాలను తోవ్వారు. ఇంతకుముందు దిన పత్రికలలో చౌదర్ గూడ లో ఎర్రమట్టి దందా పేరుతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలను చూసి రెవిన్యూ అధికారులు హడావిడి చేశారు.ఎర్ర మట్టి మాఫియా పై ఏమైనా చర్యలు తీసుకున్నారా? రెవిన్యూ అధికారులకు ఏమైనా ముడుపులు ముట్టినాయా? మరి రెవిన్యూ అధికారులకు మౌనం ఎందుకు? కొన్ని రోజుల తర్వాత తిరిగి మళ్లీ ఎర్రమట్టి దందా తొవ్వకాలను ప్రారంభించారు. రెవెన్యూ అధికారులు ఎర్రమట్టి దందా వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి? చౌదర్ గూడ గ్రామానికి దూరంగా నిర్మానుష్య ప్రదేశంలో దూరంగా ఉండటంతో వారికి అనువుగా మారింది. దినితో రెచ్చిపోయిన ఎర్ర మట్టి దందా వ్యాపారులు పెద్ద ఎత్తున ఎర్రమట్టిని జెసిబి లతో,టిప్పర్ల తొ రాత్రికి రాత్రే తరలించడం మొదలుపెట్టారు. దీనితో వ్యవసాయ భూములు పనికి రాకుండా పోతున్నాయి రెవెన్యూ అధికారులు ఎర్రమట్టి మాఫియా వ్యాపారులతో ఏమైనా కుమ్మకయ్యారా? ప్రభుత్వ భూములు కాపాడవలసిన రెవెన్యూ అధికారులు మరి ఏం చేస్తున్నారు.? ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన (వ్యక్తి) పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూములు కాపాడాలి చౌదర్ గూడ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిసి కుల గణన సర్వేలో గందరగోళం..

## సుగుణ చెరుకుల..



ప్రజావినికిడి, (హైదరాబాద్):
తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన బిసి కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళంనెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘంకార్యదర్శి సుగుణ చెరుకుల ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూగతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతంగా ఉన్నట్లు పేర్కొనగా,ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25 శాతంగా చూపించడం ఏమిటండి ప్రశ్నించారు.ఓసి, ఎస్సీ,ఎస్టీ,ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతంమాత్రంతగ్గినట్టు చూపించడం సమంజసంకాదన్నారు.2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లుగా ఉంటే,సర్వేలో 3.54 కోట్ల మందిగాలెక్కించారు,2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5శాతం.గత లెక్కల ప్రకారం బీసీజనాభా సుమారు కోటి 84 లక్షలు,తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13శాతం.ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభాపెరిగి రెండు కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలి.కానీ కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీజనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారన్నారు.సర్వేలో పాల్గొని జనాభా 10 లక్షలుగా చూపించారని అలాగే విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలుతీయలేదన్నారు.గతంలో ఓసీల జనాభా 10 శాతం లోపే అని చెబుతుండగా,ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79 శాతంగా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15 శాతంకు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రంపెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి,వారిరాజకీయ హక్కులను, విద్యా %ఉ% ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ%శీ% కుట్ర పన్నుతుందన్నారు.ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## లంకాల దీపక్ రెడ్డిని సన్మానించిన యశ్వంత్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షనిగా నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలను తెలిపిన అంబర్పేట్ డివిజన్ బీజేపీ కంటెస్ట్ కార్పొరేటర్ అంకాల యశ్వంత్.

# జిహెచ్ఎంసి లో సమయపాలన ఉండదా.?

## ఫీల్డ్ వర్క్ పేరుతో సొంత పనులకు పరిమితం... - లంచ్ టైం పేరుతో గంటలకొద్ది ముచ్చట్లు..

**బయోమెట్రిక్ విధానం లేకపోవడంతో ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో.?**
**కార్యాలయల చుట్టూ తిరుగుతున్న ప్రజల అవస్థలు పట్టేది ఎవరికీ**
**జిహెచ్ఎంసి లో ఉన్నత అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపమా.?**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో మరింత దిగజారిపోయిన పరిపాలన పద్ధతి...**



లంచ్ టైం పేరుతో గంటలకొద్ది ముచ్చట్లు ..



**ఉద్యోగ వేళలలో ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో..**

ప్రజావినికిడి,(హైదరాబాద్):

జిహెచ్ఎంసి కార్యాలయాలకు వచ్చే ప్రజల అవస్థలు అన్ని ఇన్ని కావు అసలు అధికారులు సిబ్బంది ఏ సమయానికి డ్యూటీకి వస్తారో ఏ సమయానికి వెళ్తారో ఏ సమయంలో ఆఫీసులో ఉంటారో అంతు చిక్కని రహస్యంగా మారింది.ప్రజల ఫిర్యాదులు కానీ ఇతర సమస్యలు కానీ తీర్చడానికి అధికారులు వచ్చి తీర్చాలంటే అదే ఒక సాహసంగా మారింది. ఉన్నతాధికారులు, అధికారులు,సిబ్బంది ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారింది పరిస్థితి.జిహెచ్ఎంసి పరిధి సర్కిల్లోనూ ప్రతి జోనల్ కార్యాలయంలోను ఇదంతా ఎందుకు సాక్షాత్ ప్రధాన కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది.అయిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు పాలన పూర్తిగా పదికేసింది.దానితో అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.
జిహెచ్ఎంసి లోని సిబ్బంది,ఆధికారులు వాళ్లకు ఉద్యోగ సమయం అంటూ ఏది లేదు.ఫీల్డ్ వర్క్ పేరుతో కొందరు అధికారులు సిబ్బంది కార్యాలయానికి రాకుండానే తమ సొంత పనులు నిర్వహించుకుంటారన్నఆరోపణలు ఉన్నాయి.ఆఫీసులో కూర్చున్న వాళ్లు కూడా ఏ సమయానికి వస్తారో ఏ సమయానికి వెళ్తారో ఎవరికి తెలియదు ఇక వీళ్లకు బయోమెట్రిక్ లేకపోవడంతో అడిగే నాధుడే లేకుండా పోయాడు.వాళ్ళు ఎప్పుడు వచ్చినా రిజిస్టర్లలో సిగ్నేచర్ పెడతారు కొందరు అధికారులు అయితే అసలు ఆఫీసుకు రాకుండానే సిగ్నేచర్లు పెట్టి మమ అనిపించుకుంటున్నారు.మరి ఉన్నతాధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే కిందిస్థాయి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా డ్యూటీ చేస్తారా ఏంటి.ఇక ప్రభుత్వ కార్యాలయాలలో లంచ్ టైం అంటూ గంటల తరబడి వెళ్తుంటారు.ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ఏ సమయానికి లంచ్ టైం ఉందో వాళ్లకే తెలియాలి.ఒక అధికారి లంచ్ టైం పేరుతో 12 గంటల 30 నిమిషాలకు వెళ్తే మరో అధికారి లంచ్ టైం అంటూ 3 గంటలకు వెళ్తారు ఇక మూడు గంటలకి వెళ్లిన అధికారి అక్కడినుండి డైరెక్ట్ ఇంటికే వెళ్లి లేదా సొంత పనులు చూసుకుంటూ ఉంటారు.ఇక్కడ ప్రజలకు మాత్రం సిబ్బంది అధికారులు లంచ్ టైం కు వెళ్లారని అబద్ధాలు చెబుతూ ప్రజలను కార్యాలయాల చెట్టుకు తిప్పుకోవడం సర్వసాధారణంగా మారింది.అసలు జిహెచ్ఎంసి పరిధిలో లంచ్ టైం ఎప్పుడు అన్నది గోడల పైన రాస్తే బాగుంటుందని ప్రజలు ఇబ్బంది పడరని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఉన్నత అధికారులు జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకోకపోవడంతో ప్రజలకు శాపంగా మారింది. ఇప్పుడైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు జోనల్ కమిషనర్ స్పందించి ఫీల్డ్ వర్క్ లంచ్ టైం పేరుతో డ్యూటీకి గైహాజరవుతున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బయోమెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

**- ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత -సూద్‌ను అబినందించిన సిఎం చంద్రబాబు**




అమరావతిఫిబ్రవరి 3 ప్రజావినికిడి,
సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు.
మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టెనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷-లాన్ చేస్తున్నానని' చెప్పారు.

# దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

## పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3ప్రజావినికిడి, ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందనికేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్



ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

# ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

**గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా - రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్**
**ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ**




న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 3 ప్రజావినికిడి,ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గ్టటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.
ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

------------

# ఫుట్‌పాత్‌పై జారిపడ్డమేయర్



ఫిబ్రవరి 3హైదరాబాద్:ప్రజావినికిడి,: హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. ఫుట్ పాత్ పై నడుస్తుండగా ఒక్కసారిగా కాలు బెనికి కిందపడిపోయారు. వెంటనే పక్కన ఉన్న వాళ్లు ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయమైనట్లు మేయర్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు.అసలేం జరిగిందంటే.. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని పలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ హెర్బల్ గా÷-డ్గ÷న్ లో చిల్డ్రన్ ప్లే పార్క్ ప్రారంభించారు. పంజాగుట్ట్ ÷÷-ల ఓవర్ సుందరీకరణ పనులు, నాగార్జున సర్కిల్, సోమాజిగూడ జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించారు. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభోత్సవానికి వెళ్తూ నడుస్తండగా ఒక్కసారిగా కింద పడిపోయారు.

# అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి

## కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క






న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3ప్రజావినికిడి, తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సీతక్క.

# కెసిఆర్‌కు లీగల్ నోటీసులు



ఫిబ్రవరి 3హైదరాబాద్:(ప్రజావినికిడి, : బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

# చంద్రికా టాండన్‌కు గ్రామీ అవార్డు



న్యూఢిల్లీఫిబ్రవరి 3ప్రజావినికిడి,
ప్రపంచ సంగీత రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 'గ్రామీ' అవార్డును భారత సంతతికి చెందిన గాయని, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ గెలుచుకున్నారు. బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ లేక చాంట్ ఆల్బమ్ కేటగిరిలో ఆమె ఆల్బం 'త్రివేణి' అవార్డును దక్కించుకుంది. లాస్ ఏంజెల్స్‌లోని క్రిఎ÷-టో డాట్ కామ్ ఎరేనాలో ఆదివారం 67వ గ్రామీ అవార్డ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మ్యూజికల్ అవార్డు కార్యక్రమాన్ని రికార్డింగ్ అకాడమీ నిర్వహించింది. చెన్నైలో పెరిగిన చంద్రిక అమెరికాలో స్థిరపడ్డారు. ఆమె పెప్సీ కంపెనీ ఇండియా సిఈవో అయిన ఇంద్రా నూయీకి అక్క. చంద్రిక చెన్నైలోని తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆమెకు చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ ఉంది. ఆమె తల్లి సంగీత విద్వాంసురాలు కావడంతో చంద్రికకు సంగీత శిక్షణ సులభతరం అయింది. ఆమె వ్యాపార రంగంలో రాణిస్తూనే సంగీత ప్రపంచంలో కూడా వెలుగుతున్నారు. చంద్రికా టాండన్‌కు మరోసారి గ్రామీ-2025 అవార్డు దక్కడంతో ఆమె అభిమానులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఆమెకు ఇదివరలో అంటే 2009 దశకంలో 'సోల్ కాల్' అనే ఆల్బమ్‌కు తొలి గ్రామీ అవార్డు లభించింది. చంద్రిక తన అవార్డు గ్రహణ ప్రసంగంలో 'సంగీతం అంటే ప్రేమ, కాంతి, నవ్వు మనమందరం ప్రేమ, కాంతి, నవ్వులతో నిండిపోదాం. సంగీతానికి, సంగీతాన్ని అందించే ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అంది. ఏడు ట్రాక్‌లు ఉన్న ఆమె 'త్రివేణి' ఆల్బం 2024 ఆగస్టు 30న విడుదలయింది. అందులో పాత్ వే టు లైట్, ఛాంట్ ఇన్ ఏ, జర్నీ వితిన్, ఏథెర్స్ సెరెనాడే, యాన్సియంట్ మూన్, ఓపెన్ స్కై, సీకింగ్ శక్తి అనే పాటలు ఉన్నాయి. 2025 గ్రామీ అవార్డుల ప్రత్యక్ష ప్రసారం ఇండియాలో డిస్నీ? హాట్‌స్టార్‌లో ప్రసారమైంది.

# మొదలైన లావణ్య 'సతీ లీలావతి' ప్రయాణం



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న లావణ్య త్రిపాఠి కొత్త చిత్రం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ సంయుక్త నిర్మాణంలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రానికి 'సతీ లీలావతి' అని టైటిల్ పెట్టారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ వంటి విభిన్న చిత్రాలతో పేరు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సతీ లీలావతి చిత్రం సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి. ఆనంద ప్రసాద్, జెమినీ కిరణ్ వంటి సినీ ప్రముఖులు హాజరయ్యారు. నిర్మాత హరీష్ పెద్ది ముహూర్తపు క్లాప్ కొట్టగా, వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఇందులో లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. లావణ్య త్రిపాఠి ఇప్పటికే తన టాలెంట్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమెకు ఈ చిత్రం మరింత పేరు తెచ్చిపెట్టే అవకాశముంది. దేవ్ మోహన్ కూడా తన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందేలా చేస్తున్నారు. చిత్ర బృందం ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన దర్శకుడు తాతినేని సత్య, "సతీ లీలావతి చిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. లావణ్య, దేవ్ మోహన్ జంట ఫ్రెష్ లుక్‌తో అలరిస్తారని తెలిపారు. ఈరోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తున్నాం," అని చెప్పారు. చిత్ర నిర్మాతలు నాగమోహన్ బాబు, రాజేష్ మాట్లాడుతూ, "మా చిత్రం ఆడియెన్స్‌కు అన్ని విధాలా కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సహకారం మా చిత్రానికి మరింత బలం చేకూర్చింది," అని తెలిపారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రత్యేకంగా హాజరై అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని, సతీ లీలావతి చిత్రం ప్రేక్షకుల మనసులను గెలుచుకునేలా ఉంటుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక లావణ్య త్రిపాఠి ఈ చిత్రంతో మరో మెమరబుల్ పాత్రను తన ఖాతాలో జమ చేసుకోవాలని ఆశిస్తోంది. మరి సినిమా ఎలాంటి ఫలితన్ను ఇస్తుందో చూడాలి.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌కు గ్రామీ పురస్కారం

**లాస్ ఏంజెల్స్ వేదికగా అట్టహాసంగా గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం**

**జిమ్మీ 'ది లాస్ట్ సండేస్ ఇన్ ప్లేన్స్'కు బెస్ట్ ఆడియో బుక్ నేరేషన్ విభాగంలో అవార్డు**

**మరణానంతరం ఆయనను వరించిన పురస్కారం**





అమెరికాలోని లాస్ ఏంజెల్స్ వేదికగా గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరై సందడి చేస్తున్నారు. కాగా, ఈ వేడుకల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌ను గ్రామీ అవార్డు వరించింది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన జిమ్మీ కార్టర్ (100) గతేడాది డిసెంబర్ 30న కన్నుమూసిన విషయం తెలిసిందే. మరణానంతరం ఆయనను ఈ పురస్కారం వరించింది. ఆయన రచించిన 'ది లాస్ట్ సండేస్ ఇన్ ప్లేన్స్'కు బెస్ట్ ఆడియోబుక్ నేరేషన్ విభాగంలో అవార్డు లభించింది. ఈ అవార్డును ఆయన మనవడు జేసన్ కార్టర్ అందుకున్నారు.జిమ్మీ కార్టర్ అమెరికాకు 39వ అధ్యక్షుడిగా పని చేశారు. తన పదవీకాలంలో ప్రపంచ శాంతి కోసం ఆయన కృషి చేశారు. 1980 ఎన్నికల్లో ఆయన ఓడిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రపంచ శాంతికి కృషి చేసినందుకు గాను 2002లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.




# ప్రళయ కాల రుద్రుడు

## 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ ఫస్ట్ లుక్... !

మంచు విష్ణు కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప'. భారీ బడ్జెట్ తో, భారీ తారాగణంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్నారు. 'రుద్ర' పాత్రలో ప్రభాస్ నటించారు. ఈ చిత్రంలో ప్రభాస్ ఫస్ట్ లుక్ ను చిత్ర బృందం రివీల్ చేసింది. ఈ సినిమాను సొంత బ్యానర్ పై మంచు విష్ణు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# నేను ఇడ్లీ బ్యూటీని.. మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!




నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.డైట్ ఎప్పుడు అయిపోతుందా? అని ఆత్రంగా ఎదురు చూస్తోందిట. అలాగని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయనంటోంది. తాను తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకుంటానని తెలిపింది. నిధి ఇడ్లీ ఇష్టపడినట్లే కీర్తి సురేష్ దోశెలను ఇష్టపడుతుంది. వంద రకాల బ్రేక్ పాస్ట్ లు ముందు పెట్టినా దోశె తిన్నంతగా ఇంకేమీ తినని గతంలో తెలిపింది. మరి అలాంటి ఇడ్లీ-దోశె భామలు ఇంకెంత మంది ఉన్నారో.

# ఒక స్టార్ హీరోకి 'నో' చెప్పాను: అనసూయ



సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ గురించి ఇప్పటికే ఎంతో మంది బహిరంగంగా మాట్లాడారు. లైంగిక వేధింపుల గురించి పలువురు నటీమణులు తమ అనుభవాలను వెల్లడించారు. తాజాగా సినీ నటి అనసూయ ఈ అంశంపై మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. ఓ స్టార్ హీరో అడిగితే తాను 'నో' చెప్పానని అనసూయ వెల్లడించారు. అదే విధంగా ఒక పెద్ద డైరెక్టర్ కూడా అడిగితే సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. దీనివల్ల తాను పలు ఆఫర్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. నో చెప్పడమే కాదు... దాని వల్ల వచ్చే సమస్యలను కూడా ఎదుర్కొనే ధైర్యం అమ్మాయిల్లో ఉండాలని సూచించారు. అవకాశాల కోసం వచ్చే అమ్మాయిలను హీరోలతో పాటు దర్శకులు, నిర్మాతలు వాడుకోవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. స్కూల్లో చదువుకునే రోజుల్లోనే తనకు ప్రపోజ్ చేశారని... తాను తిరస్కరించానని అనసూయ చెప్పారు. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రపోజల్స్ వచ్చాయని తెలిపారు. అమ్మాయిలు కూడా ఈజీ వేలో ఛాన్సులు రావాలని కాకుండా... కష్టాన్ని నమ్ముకుని ప్రయత్నించాలని అనసూయ సూచించింది.తనను ఇష్టపడే వాళ్ల కోసం సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తుంటానని చెప్పింది. అయితే, తాను ఎలాంటి దుస్తులు వేసుకోవాలనేది తన ఇష్టమని తెలిపింది. తాను ఫుల్ డ్రెస్ వేసుకోవాలా? లేక బికినీ వేసుకోవాలా? అనేది తన ఇష్టమని చెప్పింది. తనపై మీ పెత్తనమేంటని నెటిజన్లపై ఫైర్ అయింది.

# ఇన్స్టాలోకి ఎంట్రీ ఇచ్చిన బ్రహ్మానందం... క్షణాల్లోనే భారీగా ఫాలోయర్స్!



తెలుగు సినీ పరిశ్రమలోని దిగ్గజాల్లో బ్రహ్మానందం ఒకరు. నాలుగు దశాబ్దాలుగా తన నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తూనే ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో బ్రహ్మానందం లేని మీమ్ కంటెంట్ ను ఊహించుకోలేము. అలాంటి బ్రహ్మి సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన ఇన్స్టాగ్రామ్ లో ఖాతా తెరిచారు. బ్రహ్మానందం ఇన్స్టాలోకి వచ్చిన క్షణాల్లోనే ఆయనను ఫాలో అయ్యేవారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. లక్షన్నరకు పైగా ఆయనను ఫాలో అవుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613